

అమ్మవారికి హారతి ఇస్తున్న భక్తురాలు, దుర్గాదేవీ అవతారంలో ..



చంద్రుగొండలో...



అన్నపురెడ్డిపల్లి : పూజలు నిర్వహిస్తున్న భక్తులు



అశ్వారావుపేట రూరల్‌లో...

# నిజరూప అవతారంలో దుర్గామాత

అశ్వారావుపేట, అక్టోబర్ 22 : దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అశ్వారావుపేట, ఇల్లెందు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో అమ్మవారు ఆదివారం నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన ఉత్సవాల్లో రోజుకో అవతారంలో అమ్మవారం భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, బతుకమ్మ వేడుకలను మహిళలు సంబురంగా జరుపుకున్నారు. పలు మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానం చేశారు. బతుకమ్మల ఆటపాటలతో గ్రామాలన్నీ సందడిగా మారాయి.

### అన్నపురెడ్డిపల్లిలో...

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 22 : మండల కేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అమ్మవారు ఆదివారం విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పురోహితులు ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఆలయంలో పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

### దుర్గాదేవి అలంకరణలో...

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 22 : దేవీనవరాత్రుల సందర్భంగా అమ్మవారిని ఆదివారం దుర్గాదేవి అలంకరణలో అలంకరించారు. మండలంలోని వాడవాడల ఏర్పాటు చేసిన మండపాలు, ఆలయాల్లో దుర్గాదేవి అలంకరణలో ఉన్న వారి వద్ద పురోహితుల వేదమంత్రాల నడుమ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



అశ్వారావుపేట టౌన్ : పాతరామాలయం వద్ద అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భవాని మాలధారులు



అశ్వారావుపేట టౌన్ : దుర్గాదేవి అవతారంలో...

### రేపు అన్నదానం..

మండలంలోని నారంవారిగూడెం కాలనీ సమీపంలోని శ్రీరంగాపురంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి పుల్లారావు ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు బండి పుల్లారావు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని ఆయన కోరారు.

### అశ్వారావుపేటలో...

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 22ః దేవీశరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఆదివారం వాసవీ అమ్మవారు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఉదయమే దూపదీప నైవేద్యాలు సమర్పించిన అనంతరం సూర్యనమస్కారములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి 108 హారరతుల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలను భక్తులు తిలకించి తరించారు.

### వాడవాడలా ..

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 22 : శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల వ్యాప్తంగా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మండపాలలో వేంచేసియున్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని పాతరామాలయం వద్ద అమ్మవారికి భవానిల మాలధారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయీబ్రాహ్మణ బజార్, వడ్డెర బజార్, చింతల బజార్, చిన్నంశెట్టి బజార్, కోతమిషన్ బజార్, కాళింగుల బజార్, ఫైర్ కాలనీ, నందమూరినగర్, గుర్రాలచెరువు కాలనీలలో ఉత్సవాలు కనుల పండువగా జరిగాయి.

### చంద్రుగొండలో...

చంద్రుగొండ, అక్టోబర్ 22 : దేవీశరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనిమిచ్చారు. మండల కేంద్రమైన చంద్రుగొండ మహాలక్ష్మి ఆలయ ఆవరణలో వేదపండితులు వీవీఆర్‌కేమూర్తి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ చీదెళ్ల పవన్‌కుమార్ భక్తులకు ఏర్పాట్లు పర్యవేక్షించారు. పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### కనకదుర్గ అలంకరణలో...

దమ్మపేట రూరల్, అక్టోబర్ 22 : దసరా నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజైన ఆదివారం కనకదుర్గ అలంకరణలో గాయత్రి దేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. గాయత్రిదేవి పాదుకలకు అభిషేకం నిర్వహించారు.

### సద్దుల బతుకమ్మ సంబురాలు

చంద్రుగొండ, అక్టోబర్ 22 : నవరాత్రుల్లో భాగంగా తొమ్మిది రోజులుగా బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మతో ఉత్సవాలు సంబురంగా ముగిశాయి. సద్దుల బతుకమ్మను అందంగా తయారు చేసిన మహిళలు, ఓ చోట పెట్టి, ఆటలాడి, పాటలు పాడి , ఊరి చివరన ఎదుళ్లవాగులో నిమజ్జనం చేశారు.



దమ్మపేట రూరల్‌లో...



సద్దుల బతుకమ్మను తీసుకొస్తున్న యువతులు, మహిళలు



బతుకమ్మ ఆటలాడుతున్న మహిళలు

## తెలంగాణ ఖ్యాతిని పెంచిన పండుగా బతుకమ్మ

టేకులపల్లి, అక్టోబర్ 22 : తెలంగాణ ఖ్యాతిని పెంచిన ప్రకృతి పండుగా బతుకమ్మ అని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన బతుకమ్మ వేడుకలలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలలో కలిసి బతుకమ్మ సాంప్రదయ ఆట పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచం మొత్తం తెలిసేలా చేసిన గొప్ప పూల పండుగ బతుకమ్మ అని, తెలంగాణలో పురాతన కాలం నుంచి ప్రకృతిని ఆరాధిస్తూ, మన సంస్కృతి సంప్రదాయలకు నిదర్శనమే బతుకమ్మ పండుగ అని అన్నారు. మండల వ్యాప్తగా అన్ని గ్రామ పంచాయతీలలో ఘనంగా బతుకమ్మ వేడకలు నిర్వహించారు.



బతుకమ్మలతో మహిళలు

## వినాయకపురంలో బోనాల సందడి..

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 22 : మండలంలోని వినాయకపురం కాలనీ, ఆసుపాక గ్రామాల్లో వేర్వేరుగా ఆదివారం బోనాల కార్యక్రమం చేపట్టారు. భక్తి శ్రద్ధలతో తయారు చేసిన బోనాలను మహిళలు ఆలయాలకు తీసుకువచ్చారు. అక్కడ పురోహితుల వేద మంత్రాల నడుమ పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో ఉన్న ఆలయాలకు వెళ్లి అమ్మవార్లకు, దేవతామూర్తులకు నైవైథ్యం సమర్పించారు. మేళతాళాల నడుమ శ్రీచిలకలగండి ముత్యాలమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవైథ్యం సమర్పించారు. కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బోనాలతో ఆలయానికి బయలుదేరిన భక్తులు